# రాస్
# ఆచార్య రంగా కృషి విజ్ఞాన కేంద్రం

## రబీ కాలంలో వేరుశెనగ సాగు

(ఒక ఎకరాకు)

| | | | |
|---|---|---|---|
| 1. | లోతుగా దుక్కి దున్నుకోవాలి | | |
| 2. | దుక్కిలో | : | పశువుల ఎరువు/కంపోస్టు – 4 టన్నులు |
| 3. | విత్తనంతో పాటు సాళ్ళలో | : | యూరియా – 17 కేజీలు<br>సూపర్ ఫాస్ఫేటు – 100 కేజీలు<br>మ్యూరేట్ ఆఫ్ పొటాష్ – 33 కేజీలు |
| | ప్రతి 3 సంవత్సరాల కొకసారి | : | జింకు సల్ఫేట్ – 20 కేజీలు |
| | వేరుపురుగు ఉండే ప్రాంతాల్లో | : | ఫోరేట్ 10% గుళికలు – 6 కేజీలు |
| 4. | విత్తన మోతాదు | : | |
| | జె.ఎల్ – 24, కదిరి-4, తిరుపతి-4, నారాయణి | - | 70-80 కిలోలు |
| | టి.యం.వి.-2, తిరుపతి-1, తిరుపతి-3, కదిరి-3 | - | 55-60 కిలోలు |
| 5. | విత్తన శుద్ధి | : | మాంకోజెబ్ (డైథేన్ యం-45) – 3 గ్రా / కేజీ విత్తనానికి (లేదా) కార్బండెజిమ్ (బావిస్టిన్) – 1 గ్రా/ కేజి విత్తనానికి (లేదా) ట్రైకోడెర్మా విరిడి – 4 గ్రా/ కేజి విత్తనానికి |
| 6. | విత్తే సమయం | : | నవంబరు 15 నుండి డిసెంబరు చివరి వరకు |
| 7. | విత్తు దూరం | : | 22.5 సెం.మీ. – వరుసల మధ్య<br>10 సెం. మీ – వరుసలోని మొక్కల మధ్య |
| 8. | పొగాకు లద్దె పురుగు నియంత్రణకు పొలం గట్ల వెంబడి ఆముదం లేక పొద్దు తిరుగుడు విత్తనాలను కూడా నాటాలి. | | |
| 9. | విత్తిన 20 రోజుల తర్వాత | : | మొదటి కలుపు తీయాలి<br>9 కేజీల యూరియాను పొలంలో చల్లాలి |
| 10. | పైరు తొలిపూత దశలో (విత్తిన 35-40 రోజులకు) | : | కలుపు తీసి, 200 కిలోల జిప్సంను మొదళ్ళ వద్ద 5 సెం.మీ లోతులో వేయాలి. |
| 11. | నీటి తడులు | : | విత్తిన 20-25 రోజులకు మొదటి తడి ఇవ్వాలి.<br>విత్తిన 45 నుండి 90 రోజుల వరకు నీటి ఎద్దడి లేకుండా చూడాలి |

## 12. సస్య రక్షణ చర్యలు

a. రసం పీల్చు పురుగులు (పచ్చదోమ / పేను / తామర పురుగులు) నివారణకు

మోనో క్రోటోఫాస్ 1.6 మి.లీ/ఒక లీటరు నీటికి (లేదా) కాన్ఫిడార్ – 5 మి.లీ/10 లీటర్ల నీటికి

(లేదా) డైమిథోయేట్ (రోగార్) 2 మి.లీ/1 లీటరు నీటికి

★ విత్తిన 60–70 రోజుల తర్వాత పేను పంట నాసిస్తుంది.

b. ఆకు ముడత పురుగు నివారణకు

క్వినాల్ ఫాస్ 2 మి.లీ / 1 లీటరు నీటికి (లేదా) మోనో క్రోటోఫాస్ 1.6 మి.లీ / 1 లీటరు నీటికి (లేదా) క్లోరో పైరిఫాస్ 2.5 మి.లీ / 1 లీటరు నీటికి

c. పొగాకు లద్దె పురుగు నివారణకు

1. దీపపు ఎరలను పొలంలో ఉంచాలి.
2. 4 ఫిరమోన్ ఎరలను పొలంలో ఉంచాలి.
3. పక్షులు కూర్చొనుటకు పంగ కర్రలను పొలంలో అక్కడక్కడా నాటాలి.
4. 5 కేజీల తౌడు + 1/2 కేజీ బెల్లం లేక చెరుకు మడ్డి + 250 మి.లీ క్లోరోపైరిఫాస్ + 3 లీటర్ల గోరువెచ్చటి నీరు కలిపి వుండలుగా తయారు చేయాలి. ఈరోజు ఉదయం తయారుచేసిన వుండలను మరుసటి రోజు సాయంత్రం పొలంలో వేయాలి.
5. ఎన్.పి.వి. ద్రావణము – 200 మి.లీ పిచికారి చేయాలి
6. చివరగా పొగాకు లద్దె పురుగు ఉధృతి ఇంకా వుంటే, క్వినాల్‌ఫాస్ 2 మి.లీ లేక క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

d. తిక్కా ఆకుపచ్చ తెగుళు నివారణకు

1. విత్తన శుద్ధి చేయాలి
2. మచ్చలు కనబడినప్పటి నుండి మ్యాంకోజెబ్ 2.5 గ్రా + కార్బండెజిమ్ 1 గ్రా / లీటరు నీటికి కలిపి 15 రోజుల కొకసారి చల్లాలి.